నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
శుక్రవారం
18,ఏప్రిల్ 2025

# శతాబ్ది బ్రహ్మోత్సవాల నిర్వహణ అభినందనీయం

**కర్నూలు-నవభూమి ::** పాతనగరంలోని పేట శ్రీరామాలయంలో శతాబ్ది బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ అన్నారు. గత ఐదు రోజులుగా ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా పాతనగరంలో బుధవారం రాత్రి సీతారామచంద్ర, లక్ష్మణ స్వామి ఉత్సవ విగ్రహాలతో భారీ దివ్య మంగళ రథోత్సవం నిర్వహిం చారు. ఈ రథోత్సవాన్ని టీజీ వెంకటేశ పూజలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేట రామాలయ అభివృద్ధికి మంత్రి టీజీ భరత తనవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారని అన్నారు. కార్యక్రమంలో ఆలయంలో అన్నప్రసాద దాత, కేవీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ కేవీ సుబ్బరెడ్డి, అఖిల భారత కరివేన నిత్యాన్నదాన సత్రం జిల్లా కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చిలుకూరు ప్రభాకర్, లలితాపీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం స్వామి, వెల్దుర్తి ఆంజనేయ స్వామి, వీహెచపీ నాయ కులు ప్రాణేశ, మాళిగి భానుప్రకాశ, ఈపూరి నాగరాజు పాల్గొన్నారు.వైభవంగా స్వామివారి కల్యాణంబ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉద యం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో వివిధ ప్రాం తాలకు చెందిన బ్రాహ్మణ పండితులు, అశేష భక్తులు పాల్గొన్నారు. రాత్రి జరిగిన స్వామివారి దివ్య మంగళ రథోత్సవ ఊరేగింపు జరిగింది.




## భీమడోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ( ఏఎంసీ )చైర్మన్‌గా శేషపు శేషగిరి



**దెందులూరు ఏప్రిల్ 17 నవభూమి :**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భీమడోలు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ శేషపు శేషగిరి ని ప్రభుత్వం భీమడోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా ఏఎంసీ చైర్మన్ గా నియమితులైన భీమడోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శేషపు శేషగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏఎంసీ చైర్మన్ తనని ఎంపిక చేసినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు మా గౌరవ మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఇంత పెద్ద బాధ్యత తనకు అప్పచెప్పినందుకు బాధ్యతగా నడుచుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా భీమడోలు మండల బిజెపి సీనియర్ నాయకులు ప్రవీణ్ పటేల్ పాటు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శాస్త్రి పలువురు నాయకులు శేషపు శేషగిరికి శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుండి గాలాయగూడెం శ్రీ నాగాశ్విని పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు

### శ్రీ నాగాస్విని ఉత్సవాలను ప్రారంభించనున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్




**దెందులూరు ఏప్రిల్ 17 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం లోని చల్లని తల్లిగా పేరుపొందిన శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీ నాగాశ్విని పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను శుక్రవారం ఉదయం దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చేతుల మీదగా ఉత్సవాలను ప్రారంభిస్తారని శ్రీ నాగస్విని ఉత్సవ కమిటీ సభ్యులు పూజారి శ్రీనివాసరావు శ్రీమతి కనకదుర్గ. పూజారి అన్నవరం శ్రీమతి దుర్గమ్మ దంపతులు తెలిపారు. మూడు రోజులపాటు శ్రీ నాగస్విని అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ గా జరుగుతాయని ఆదివారం ఆలయ ఆవరణలో భారీ నిప్పులు గుండం(అగ్నిగుండం) నిర్వహించడం జరుగుతుందని వేలాది మంది భక్తులు అమ్మవారు దర్శించుకోనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం పూర్తయిందని గాలాయి గూడెం శ్రీ నాగాశ్విని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఏలూరు జిల్లా అధ్యక్షుడుగా కొత్తపల్లి మురళీ కృష్ణ ఎంపిక



**దెందులూరు ఏప్రిల్ 17 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వేగివాడ గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులుగా నియోజవర్గ అధ్యక్షులుగా పనిచేసిన కొత్తపల్లి మురళీకృష్ణ ను ఏలూరు జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జిల్లా నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ లక్ష్యాలు అనుగుణంగా పనిచేస్తానని మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని రాష్ట్ర కమిటీ ఆదేశాలను జాతీయ కమిటీ ఆదేశాలను మరింత క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పనిచేస్తుందని కొత్తపల్లి మురళీకృష్ణ అన్నారు.

## ఉభయ గోదావరిజిల్లాలఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్ర గోపి మూర్తి మద్దతు కోరిన దళితసేన




**దెందులూరు ఏప్రిల్ 17 నవభూమి :**ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కార్యాలయం భీమవరం లో ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ శ్రీ బొర్ర గోపిమూర్తి నీ మర్యాదపూర్వకంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ ఏలూరు జిల్లా దళిత సేన వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మరియు విద్యా హక్కు చట్టం పరిపూర్ణంగా అమలుకు కృషి చేస్తున్నందున పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సమస్య లు అయిన ఎస్సీ ఎస్టీ బీసీలు సాగు చేసుకునే సాగు భూములకు సాగు పట్టాలు మంజూరు చేయాలని , రాష్ట్రంలో డప్పుకళాకారులకు చర్మకారులకు మరియు సంక్షేమ పెన్షన్లు అర్హులైన వారికి మంజూరుకై అదే విధంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం బాధితుల కు న్యాయం జరుగుటకు మరియు వారిసమస్యల పరిష్కారానికై దళిత సేన చేయు పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్సీ బొర్ర గోపి మూర్తి నీ కోరగా అందుకు న్యాయపరమైన సమస్యలు పరిష్కారానికి ఎప్పుడు సంపూర్ణ మద్దతు ఇస్తానని పేర్కొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్‌కు వచ్చిన

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

◆ అధికారులు అందరూ ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్‌కు తప్పకుండా హాజరు కావాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 17: నవభూమి :**అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం సాంఘిక గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూలు తెగల వర్గాల వారి నుండి ఫిర్యాదుల సేకరణకు నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్, డిఆర్ఓ ఏ.మలోల, అడిషనల్ ఎస్పీ డివి రమణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, ఆర్డీవో కేశవ నాయుడు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ డి డి రాధిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ జయంతి రామ్ జయంతిసందర్భంగా ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ ను ఏర్పాటు చేయాలని కొంతమంది సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరడం జరిగిందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందని, గత ఆగస్టు మాసంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ వచ్చిన అర్జీలు పరిష్కరించబడ్డాయని, ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి 238 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించే రోజున ప్రతి ఒక్క జిల్లా అధికారి తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆదేశించారు. అంతేకాకుండా మీ వద్దకు వచ్చిన అర్జీలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. వీరే కాకుండా మహిళలు వికలాంగులు, గిరిజనులు మీ దగ్గరికి వచ్చే అర్జీదారు చాలా దూరం నుండి చాలా ఇబ్బందులు పడి మీ వద్దకు వస్తే వారు చెప్పే విషయాన్ని ఓపికతో విని పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. జిల్లా అధికారి వద్దకు వెళ్లిన సమస్య పరిష్కారం అవుతుందని అర్జీదారునికి భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి వినోద్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎస్డిఎస్పిడి నాగమణి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం-బెంగళూరు రైలుకు

# భారత రైల్వే శాఖ ఆమోదం

◆ ఎంపి అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషికి ఫలితం ◆ నెరవేరిన అనంతపురం ప్రజల చిరకాల కోరిక



**అనంత పురం ఏప్రిల్ 17 నవభూమి :**అనంతపురంసామాన్య ప్రజల అనేక సంవత్సరాల కోరికకు భారత రైల్వే శాఖ స్పందించింది. శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం నుంచి బెంగళూరుకు నడుస్తున్న ఎం ఈ ఎం యు రైలును అనంతపురం వరకు పొడిగిస్తూ కేంద్ర రైల్వే బోర్డు 2025 ఏప్రిల్ 15 న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సుస్థిర నిర్ణయం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషితో, పట్టు, నిబద్ధతతో సాధ్యమైంది. ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని, పార్లమెంట్ సమావేశాల్లో డిమాండ్ చేసి అనేకసార్లు దక్షిణ మధ్య రైల్వే దక్షిణ పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్లను కలిసి,పుట్టపర్తి-బెంగళూరు రైలును అనంతపురం వరకు పొడిగించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ విషయాన్ని పరిష్కరించేందుకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి వీరన్న సోమన్న ని వ్యక్తిగతంగా కలుసుకొని, ఆయన్ను ఈ అంశంలో జోక్యం చేసుకుని పుట్టపర్తి - బెంగుళూరు రైలు ను అనంతపురం వరకు పొడిగించాలనీ కోరారు. వారి సహకారంతో, రెండు రైల్వే జోన్‌లను ఒప్పించి, ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అనంతపురం ప్రజలకు రైలు సౌకర్యాన్ని పూర్తిగా అందజేయగలిగారు.ఈ పొడిగింపు వల్ల ఇకపై అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లేందుకు సులభంగా ప్రయాణించవచ్చు. ఇది సామాన్య ప్రయాణికుల మాత్రమే కాకుండా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు ఎంతో ఉపశమనం కలిగించనుంది.ఇప్పటి వరకు ఉన్న స్టాపేజ్ తో పాటు సోమేశ్వర, విధు రాస్వర్థం, కొత్త చెరువు, బాసంపల్లె, చిగిచెర్ల, జంగా లపల్లె, ప్రసన్నాయనపల్లి స్టేషన్లు లో కూడా ఈ రైలు స్టాపింగ్ సదుపాయం ఇస్తూ ఈ పొడిగింపు ప్రయాణ మార్గంలో కలపబడ్డాయి.ఈ రైలు పొడిగింపు అనంతపురం జిల్లాకు ఆర్థిక, సామాజిక ప్రగతికి ఊతమిచ్చే నిర్ణయం కావడమే కాకుండా, రవాణా అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది.ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ భారత ప్రభుత్వ రైల్వే శాఖకు, రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ %-% అతి త్వరలోనే కేంద్ర రైల్వే మంత్రి గారి చేతుల మీదుగా ఈ సేవ త్వరలోనే అమలులోకి రానుందని తెలిపారు.ఈ రైలు అనంతపురం స్టేషన్ నుండి మధ్యాహ్నం గం 2.10 నిముషాలకు బయలుదేరి సాయంత్రం 7 గంటలకు బెంగళూరు స్టేషన్ చేరుకుంటుంది.

## ఉపాధి హామీ బకాయిలు చెల్లింపులు కోసం

# చేతులెత్తి దండం పెడుతు కూలీల నిరసన



**మాడుగుల ఏప్రిల్ 17 నవభూమి :**దేవరాపల్లి : మండలం లోని గురువారం దేవరాపల్లి వాకపల్లి పంచాయతీ లో ఉపాధి హామీ కూలీలు పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని చేతులెత్తి దండం పెడుతు నరేంద్ర మోడీ పవన్ కల్యాణ్ బాబు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.వీరికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 55 కోట్లు ఉపాధి హామీ భకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు.13 వారాలు నుండి బకాయిలు చెల్లింపులు చేయకపోతే కూలీలు ఎలా బ్రతకాలంటు అగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 55 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు.సకాలంలో బకాయిలు చెల్లింపులు చేయని సంభందిత శాఖ పై కూలీలు కేసులు పెట్టుకోనె అవకాశం చట్టంలో ఉందని అన్నారు.అటువంటి అప్పుడు కూలీలు ఎందుకు ప్రభుత్వం పై కేసులు పెట్టకూడదో సమాదానం చేప్పాలని ప్రశ్నించారు?.ఆ పరిస్థితి రాక ముందే తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు.ఈ సంవత్సరం కొత్త పనులకు గాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోమంటు ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.మండు టెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయిత స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.గతంలో తట్టా గునపాపం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని , అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచినట్లు ప్రకటించడం అన్యాయమన్నారు.ఉపాధి హామీ శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీలు కష్టాన్ని అర్దం చేసుకోకపోవడం విచార కరమన్నారు.ఉపాధి హామీ కి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా 62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు.నిత్యవసర ధరలు వీపరీతంగా పెరిగిపోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలీ ఏ మూలకు సరిపోదన్నారు.13 వారాలు నుండి బకాయిలు నేటికీ చెల్లించకపోవడం కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మెటీరియల్ చార్జీలు వీపరీతంగా పెంచేసి కూలీలు పొట్ట గోడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఉపాధి కూలీలు కష్టం పైనే రాష్ట్రం అభివృద్ధి ఉందన్నారు.కూలీలు పనులు చేస్తే కేంద్రం నుండి వచ్చే మేటిరియల్ చార్జిలతో సి సి రోడ్లు పంచాయతీ భవనాలు స్కూల్ ప్రహరీ గోడలు పసువులు సెడ్డులు వంటి అనేక అబివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు.ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో మొదటి స్థానంలో అనకాపల్లి జిల్లా ఉందని జిల్లా కలెక్టర్ గారే స్వయాన ప్రకటీంచారని మరి పనిచేసిన కూలీలకు కూడా బిల్లులు చేల్లింపులో మొదటి స్థానంలో ఉండాలి కాదా అని ప్రశ్నించారు.వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని , బకాయిలు చేల్లింపులు చేయని ప్రభుత్వం పై ఎందుకు కేసులు పెట్టకూడదో సమాదానం చేప్పాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో అదిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి



**నెల్లూరు,ఏప్రిల్ 17,(నవభూమి):**:దగదర్తి మండలం,తిరివీదిపాడు గ్రామానికి చెందిన పుట్ట పురుషోత్తంతో ప్రేమించి.. ఏప్రిల్ 13వ తేదీన పెళ్లి చేసుకున్నానని.. అయితే ఆమె కుటుంబ సభ్యులతో తనకు,తన భర్తకు ప్రాణహాని ఉందని.. రక్షణ కల్పించాలని.. ఉన్నతధికారులకు బాధితులు కాత్యాయని నెల్లూరు సిటీ జర్నలిస్ట్ భవన్ లో మీడియా ముందు వేడుకుంది.నెల్లూరు సిటీ జర్నలిస్ట్ భవన్ మీడియా సమావేశంలో బాధితురాలు కాత్యాయని మాట్లాడుతూ మేమిద్దరం ఒకరొకరు ఇష్టపడి వివాహం చేసుకున్నామని,తమ కులాలు వేరైనందున తల్లితండ్రులు వివాహాన్ని ఒప్పుకోలేదని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే నెల్లూరు రూరల్ డీఎస్పీని, బుచ్చిరెడ్డిపాలెం సబ్ ఇనస్పెక్టర్ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఆమె కుటుంబ సభ్యులు వలన తనకు,తన భర్తకు ప్రాణహాని ఉందని.. ఉన్నతఅధికారులు స్పందించి.. రక్షణ కల్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

## నేటి నుంచి శ్రీ నాగాస్విని పేరంటాలు తల్లి వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు ఏప్రిల్ 17 నవభూమి :**గాలాయగూడెంలో వెలసిన శ్రీ నాగాస్విని పేరంటాలు తల్లి నాలుగవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు పూజారి అన్నవరం దుర్గమ్మ పూజారి శ్రీనివాసరావు. కనకదుర్గ దంపతులు అన్నారు. 18 తేదీరాత్రి కూచిపూడి నృత్యాలు డాన్స్ బేబీ డాన్స్ 19న రాత్రిచింతామణి నాటకం 20వ తేదీన మ్యూజికల్ నైట్ జరుగుతాయి.అన్నారు. ఉత్సవాలు చివరి రోజు 20వ తేదీన వేలాది భక్తులు సమక్షంలో ఉదయం 11 గంటలకు శ్రీ నాగాస్విని అమ్మవారి ఆలయ ఆవరణలో అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించి దీవెనలు పొందాలని కోరారు. ఉత్సవాలను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభోత్సవం చేస్తారని వివరించారు. కాగా ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

## శిల్పారామంలో కొత్త హంగులకు శ్రీకారం

### ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో పర్యాటకుల కోసం ప్రత్యేక సౌకర్యాలు

### నూతనంగా బ్యాటరీ కార్ ప్రారంభించిన ఎమ్మెల్యే

### బ్యాటరీ కార్‌లో శిల్పరామం మొత్తం చుట్టేసిన ఎమ్మెల్యే




**అనంతపురం ఏప్రిల్ 17 నవ భూమి :**అనంతపురం నగర శివారులోని శిల్పారామంలో కొత్త హంగులు సంతరించుకుంటున్నాయి. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో పర్యాటకులను ఆకర్షించే కార్యక్రమాలు చేపడుతున్నారు. తాజాగా శిల్పారామంలో బ్యాటరీ కార్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. టీడీపీ నాయకులు, పర్యాటక శాఖ అధికారులతో కలిసి బ్యాటరీ కార్ ను ప్రారంభించిన అనంతరం ఆయన అందులో ప్రయాణిస్తూ.. పార్కు మొత్తం తిరిగారు. శిల్పారామం మొత్తం చూసేందుకు ప్రజల సౌకర్యవంతంగా ఉండేలా, చిన్న పిల్లలకు వినోదం కోసం, అలాగే మ్యారేజ్ ఫోటోషూట్ కు వచ్చే వారికి ఈ బ్యాటరీ కారు ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా శిల్పారామంలో ఉన్న సమస్యల్ని ఎమ్మెల్యే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తు, కొత్త బోర్ ను ఏర్పాటు చేయడానికి ఆదేశాలిచ్చారు. అలాగే కొత్త టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి, శిల్పారామం పార్క్ లో మరిన్ని అభివృధ్ది పనులకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. శిల్పారామంలో నెల వ్యవధిలో పెడల్ బోటింగ్ యాక్టివిటీ ప్రారంభించాలని ఆదేశించారు. పర్యాటకులకు ఆకర్షించే విధంగా ఇక్కడ ఏర్పాట్లు ఉండాలన్నారు. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని, ఒ?క ప్రత్యేక అనుభూతి ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. శిల్పారామం ఏవో శివ ప్రసాద్, స్థానిక టిడిపి నాయకులు డాక్టర్ హరిప్రసాద్, సాదిక్, దాదాపీర్, బాబు, ధనమూర్తి, లింగమయ్య, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, నెట్టెం బాలకృష్ణ, మహిళ నాయకురాలు వడ్డే భవాని, శోభ, రమీజా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పక్కన పెడ దిబ్బలు: ఈఓపీఆర్డీ శారదాదేవి



**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ ఏప్రిల్ 17:**పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని జాతీయ రహదారులు, రహదారుల ప్రక్కన పెడ దిబ్బలు తొలగించాలని ఈఓపిఆర్డీ శారదాదేవి అన్నారు. గురువారం మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగునీటి కాలువలు తరచూ శుభ్రం చేయాలన్నారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం వేయరాదని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారుల ప్రక్కన పేడ దిబ్బలు వేయరాదని తెలిపారు. ఈ నెల 25వరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను మండల వ్యాప్తంగా నివసిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే పేడ దిబ్బలు ఉన్నట్లు గుర్తించి లబ్దిదారులకు నిర్ణీత గడువు ఇచ్చినా వారిలో స్పందన రాకపోవడంతో జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో కోగిలేరులో రహదారి ప్రక్కన వున్న పేడదిబ్బలను తొలగించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్‌లో విపత్తులు స్పందన సేవలు



**కొత్తపేట నవభూమి:**విపత్తులు-ప్రమాదాలు జరిగేటప్పుడు వెంటనే ఏ విధంగా స్పందించాలి! దాని వలన జరిగే మేలు,ప్రతివారు ప్రమాదాలు జరగకుండా ఎలా రక్షించుకోవాలో! అగ్నిమాపక అధికారి టి శ్రీనివాస్ గారు విద్యార్థులకు చక్కగా వివరించారు.స్థానిక భాష్యం స్కూల్ ఆవరణలో అగ్నిమాపక వరోత్సవాలు సందర్భంగా ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రాక్టికల్ గా చేసి చూపించారు. కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్ జె.శ్రీనివాస్,ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు,చాంప్స్ ప్రిన్సిపాల్ ఎన్. రమాజ్యోతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ శుక్రవారం 18,ఏప్రిల్ 2025

# గ్రామాలకు మహర్దశ: ఎమ్మెల్యే



**ఆత్మకూరు- నవభూమి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ చేకూరిందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలంలోని కరివేనలో రూ.2.25కోట్లు, నల్లకాల్వలో రూ.20లక్షలు, వెంకటాపురంలో రూ.45.5లక్షలు, వడ్లరామాపురంలో రూ.35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని అన్నారు. హామీలన్నీ తప్పక అమలు చేసి తీరుతామన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఎంపీడీవో సుబ్రమణ్యం, పంచాయతీ రాజ్ ఏఈ సుబ్బయ్య, ఎంపీపీ తిరుపాలమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు కర్నాటి శ్రీరాములు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మహానందిగంగాదేవి, వెంకటరమణ, మాణిక్యమ్మ, నాయ కులు రాజారెడ్డి, మల్లికార్జునరెడ్డి, రఫీషా, రమేష్, గోవర్ధన్‌రెడ్డి, కొండలరావు, రవినాయక్, దినకర్, శరత్, శేషన్న, చిన్న, లింగస్వామి ఉన్నారు.కరివేనలో వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే బుడ్డాఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, హౌసింగ్, ఇళ్లస్థలాలకు సంబంధించి లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు.

# పుట్టపర్తిలో టిడిపి జిల్లా కార్యాలయాన్ని పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె



**అనంతపురం ఏప్రిల్ 17 నవభూమి :**శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజినప్ప లు పరిశీలించారు. జిల్లా కేంద్రం పుట్టపర్తి లో టీడీపీ కార్యాలయం పుట్టపర్తి సమీపంలోని మామిళ్ళ కుంట సమీపంలో నూతన కార్యాలయం రూపుదిద్దుకుంది. నూతన కార్యాలయాన్ని గురువారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పరిశీలించారు.కార్యాలయంలో ఫర్నిచర్ తో పాటు ఫ్యాన్లు కుర్చీలు తగినన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అతి త్వరలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ , జిల్లా మంత్రులు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రులు , ఎమ్మెల్యేలు ,ఎంపీ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

# సబ్సిడీ రుణాలకు సిబిల్ స్కోర్ అడ్డంకి బ్యాంకుల తీరు పేదలపై భారం

## కార్పొరేషన్ రుణాలకు స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం



**కొత్తపేట నవభూమి:**ప్రభుత్వం ఓసీ ,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలు పేద, మధ్యతరగతి నిరుద్యోగ యువతకు ఉపశమనం కలిగించే ఒక మార్గంగా మారాయి. కానీ, ఈ రుణాలను బ్యాంకులు సిబిల్ స్కోర్ నెపంతో తిరస్కరిస్తున్న పరిస్థితి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను తీవ్రంగా నిరాశకు గురిచేస్తోంది.రుణానికి అర్హత ఉన్నవారు సైతం బ్యాంకుల వద్ద నిరాకరణకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో బ్యాంకు ఉద్యోగుల వైఖరి హేళనగా ఉండడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై వివక్షత చూపడం కూడా బాధాకరం. ఇది కేవలం ఆర్థిక అంశమే కాదు, సామాజిక న్యాయాన్ని దెబ్బతీసే విధంగా మారుతోంది. కొంత మంది కార్పొరేషన్ ఋణాలు అంటే భయపడే విధంగా మారింది.లిదేవుడు వరం ఇచ్చిన పూజారి వరం ఇవ్వలేదులి అనే చందంగా మారింది. ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు కుటుంబ ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న యువతకు కార్పొరేషన్ రుణాలు కొంతమేర ఉపశమనం కలిగించగలవు. కానీ బ్యాంకుల నిరాకరణలతో నిజంగా లబ్ధి పొందేవారు గణనీయంగా తక్కువగా ఉన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు ఎప్పుడైతే గ్రౌండ్ లెవెల్‌లో అందుతాయో అప్పుడే ప్రజలకు నిజమైన ప్రయోజనం ఉంటుంది.గత వైసిపి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లు విభజించింది తప్ప ఏ కార్పొరేషన్ కి రూపాయి కేటాయించకుండా కార్పొరేషన్లకు అన్యాయం చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, కార్పొరేషన్లకు విడుదల అయిన నిధులు స్వల్పంగా ఉన్నప్పటికీ, ఉన్నవాటిని సమర్థంగా వినియోగించుకునే విధంగా బ్యాంకులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం అత్యవసరం. ముఖ్యంగా సబ్సిడీ రుణాలకు సిబిల్ స్కోర్ మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఏప్రిల్ 17 :**పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని ముత్తుకూరు ప్రాథమిక పాఠశాల ముత్తుకూరు నందు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రెడ్డి గారు మరియు ఎస్టియు మండల అధ్యక్షులు బాబు రెడ్డి గారు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఎంఈఓ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ముఖ్యమైన జ్ఞానం ఎక్కడి నుంచి వస్తుందంటే అది కేవలం విద్య ద్వారానే లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి ఎంతో క్రమశిక్షణతో విద్యని అభ్యసించాలని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరడం జరిగింది అలాగే బాబు రెడ్డి గారు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఒక భాగమని ప్రతి విద్యార్థి అని రంగాలు ఎదిగినప్పుడే వాడు భవిష్యత్తు బంగారు బాటవుతుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అలాగే ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, డివిజనల్ కన్వీనర్ నారాయణస్వామి ప్రధాన ఉపాధ్యాలు చంద్రయ ఉపాధ్యాయులు,చంద్రశేఖర్ శకుంతల, వసంతఆర్థిక కార్యదర్శి శివ ప్రకాష్ బాబు, బయన్న, లక్ష్మీపతి, శ్రీనివాసులు , ఉష,నీరజ, మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలు తెలుసుకుని.. వారికి సేవలందిస్తున్నాం

◆ పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం, ఏప్రిల్ 17 : నవభూమి :**ప్రజా అవసరాలను నిశితంగా పరిశీలించి వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, రైతు పక్షపాత ప్రభుత్వమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ఆయన గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా లెక్చరర్స్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం రుద్రంపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన 20 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. రుద్రంపేటకు వచ్చిన సమయంలో ఇక్కడ లో ఓల్టేజి సమస్య కారణంగా తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. అందుకే ఇక్కడ నూతనంగా 30 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించమన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇప్పటికే 20 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. రెండు కోట్లతో ఈ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒక అనంతపురం జిల్లాకే 650 ట్రాన్స్ ఫార్మర్లు వచ్చాయని 500 కిలోమీటర్ల విద్యుత్ కేబుల్ ఇప్పటివరకు వేశారని అన్నారు. గత ఐదేళ్లలో కనీసం ఒక ట్రాన్స్ ఫార్మర్ కానీ లేక ఒక పోల్ మార్చిన సందర్భం కూడా లేదన్నారు. మరోవైపు రైతులు కూడా వ్యవసాయ పొలాల్లో ఇబ్బందులు పడకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. జూన్ 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అందజేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి మొదటి నుంచి రైతు పక్షపాతిగా ఉన్నారన్నారు. రైతుకి ఏ సమస్య ఉన్నా.. తెలుసుకుని మరి వారికి పరిష్కారం చూపిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఈఈ షాకీర్, స్థానిక కార్పొరేటర్ లాలు, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతు లక్ష్మీనరసింహాలు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, నాయకులు,పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించండి

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు,ఏప్రిల్ 17,(నవభూమి)::**ఖరీఫ్ సీజన్ లో కోవూరు రైతులు 500 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.జిలా సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 1లక్షా 10వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే సదరన్ ఛానల్,ఈస్టర్న్ ఛానల్ మరియు పైడేరు ఎస్కేప్ ఛానళ్ల షట్టర్లకు మరమత్తులు చేసి నీటి వృధాను అరికట్టాలని కోరారు. వ్యవసాయ రంగంలో నీరు పొదుపుగా వినియోగించాలన్నా,నీటి దుర్వినియోగం అరికట్టాలన్నా,క్షేత్ర స్థాయిలో నీటి పంపిణి చేసే లష్కర్ల వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం వుందన్నారు.గత కోనేళ్ళుగా పెండింగ్ లో వున్న లష్కర్ల జీత భత్యాలు బకాయిలు సమస్యను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారిని కోరారు. గత ఆరేళ్లుగా ఆలనా పాలన లేక అస్తవ్యస్తమైన సాగునీటి రంగంలో నీటి సంఘాల ఎన్నికలు జరిపి సాగునీటి పంపిణీలో జవాబుదారితనానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికయ్యాక తొలిసారిగా జిలా సాగునీటి సలహా మండలి సమావేశమై విచ్చేసిన ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, సాగునీటి సంఘ అధ్యక్షులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.పెన్నా డెల్టా పరిధిలోని కోవూరు నియోజకవర్గంలో 1లక్షా 90 వేల 3 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించిన కోవూరు రైతాంగానికి ఆమె అభినందించారు. కనిగిరి రిజర్వాయర్ ప్రధాన గేట్లు పూర్తిగా పాడైపోయాయని వీలైనంత త్వరగా మరమత్తులు చేయించే దిశగా ప్రయత్నించాలని కోరారు. కనిగిరి రిజర్వాయర్ మరియు జాఫర్ సాహెబ్ కాలువ పరిధిలో రబి సీజన్లో సాగు చేసే దాదాపుగా 1 లక్షా 30 వేల ఎకరాలలో ఆయకట్టు చివరి ఎకరా వరకు సాగునీరు అందించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇరిగేషన్ అధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు.ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులు మరియు రైతులతో సమన్వయం చేసుకొని ప్రణాళికా బద్ధంగా నీటి పంపిణి చేసి నీటి వృదాను అరికట్టడంతో పాటు చివరి ఆయకట్టు వరకు నీరు అందించి అధిక దిగుబడి సాధించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో జిల్లా కలెక్టర్ ఆనంద్,ఇరిగేషన్ ఎస్ ఇ దేశీనాయక్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి,కాకర్ల సురేష్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి,సోమశిల ప్రాజెక్ట్ ఛైర్మన్ కేశవచౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి దేవస్థానంలో చనిపోయినటువంటి

# ఆవుల సంఖ్య అభూత కల్పన



**బాపట్ల-నవభూమి :** బాపట్ల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బావుడా ఛైర్మన్ శ్రీ సలగల రాజశేఖర్ బాబు గారు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బూమన కరుణాకర్ రెడ్డి గారి అనేటువంటి ఒక పెద్ద మనిషి తిరుమల తిరుపతి దేవస్థానంలో చనిపోయినటువంటి ఆవుల సంఖ్యను గురించి అబూత కల్పనలు చెబుతూ అసత్య ప్రచారం చేస్తూ దానికి ఒక రకమైన మత కుల రంగును అంటగట్టే దాని కొరకు ఒక దుర్మార్గమైనటువంటి ప్రయత్నం చేస్తా ఉన్నాడు. వాస్తవానికి నాస్తికుడని ప్రకటించుకున్నటువంటి భూమన కరుణాకర్ రెడ్డి గారిని గత వైసిపి ప్రభుత్వం టిటిడి ఛైర్మన్ గా నియమించడమే ఒక పెద్ద నేరం పాపం అని నేను భావిస్తున్నాను. అదే కరుణాకర్ రెడ్డి వాళ్లు చేసినటువంటి వాళ్ళ పార్టీ చేసినటువంటి వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు జరిపినటువంటి అకృత్యాలకు వ్యతిరేకంగా అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజా హింస పాలనకు వ్యతిరేకంగా నియంత పాలనకు వ్యతిరేకంగా మరి ఎన్ని రకాలైనటువంటి దుర్మార్గాలు ఆకృత్యాలు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని చేయవచ్చు అన్ని రకాలైనటువంటి ఆకృత్యాలు చేసినటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఏకపక్షంగా తిరస్కరించి ,151 స్థానాల నుంచి 11 స్థానాలకు దిగజార్చినటువంటి సత్యాన్ని వాళ్లు మర్చిపోయి వాళ్ళ యొక్క దుర్మార్గమైనటువంటి పరిపాలన గురించి పురాలోచన చేసుకోవలసినటువంటి వాస్తవాన్ని మరిచిపోయి ప్రజలు ఎందుకు తిరస్కరించారు అని ఆత్మ పరిశీలన చేసుకోవలసినటువంటి విషయాన్ని మర్చిపోయి ఎదుటి వాడి మీద గడ్డేసి అధికారంలోకి రావాలని దుర్మార్గం అయినటువంటి ఆలోచన ఇప్పటివరకు కూడాను వాళ్లలో నుంచి వీడకపోవడం చాలా దురదృష్టకరం. అదృష్టం కొద్ది వైసిపి అనేటటువంటి ఒక రాజకీయ పార్టీ రాష్ట్రంలో మనుగుణ సాగించటం అనేది చాలా దుర్మార్గమైనటువంటి విషయం గతంలో నాయకుడికి అత్యంత సన్నిహితంగా ఉన్నటువంటి శ్రీ కరుణాకర్ రెడ్డి గారు తన కోల్పోయినటువంటి ప్రాబల్యాన్ని నాయకుడు దగ్గర తిరిగి సంపాదించుకునే దానికోసం ఇంత నీచానికి దిగజారాల్చినటువంటి అవసరం లేదు దయచేసి ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకోండి. పుట్టినటువంటి ప్రతివాడు సరిపోక తప్పదు మూగజీవాలు అక్కడున్నటువంటి పరిస్థితుల్లో యావరేజ్గా గత ఎన్ని సంవత్సరాల నుంచి మన యావరేజ్ చేసుకున్న నెలకి ఒక పది జీవాలు సరిపోతా ఉన్నాయనేది జగమెరిగినటువంటి సత్యం అది ఏ ప్రభుత్వం టిటిడి ఛైర్మన్గా ఎవరైనా ఉండనివ్వండి దానికి మతపు రంగు లేదా మరొక కొరకు రంగు మరొక రంగు పులిమి రాజకీయ లబ్ది పొందాలని చేసేటువంటి కరుణాకర్ రెడ్డి గారి దుర్మార్గమైనటువంటి ప్రయత్నాన్ని నేను ఖండిస్తా ఉన్నా. వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని నాస్తికుడు అయినటువంటి నీవు నల్లరాయి అక్కడ ఉన్నది ఆ నల్ల రాయికి శక్తి ఏముంది ఇప్పుడు నేను వెళ్లి చెప్పులు విసురుతాను చెప్పిన ప్రకటన చేసినటువంటి నీవు నీ నాయకుడి మెప్పు పొందడం కోసం ఆయనతో శభాష్ జరిపించుకో దానికోసం ఓవర్ నైట్ భక్తుడు అయిపోయి కుల మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం కడుక్కోవడానికి చేసేటువంటి ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా ఖండిస్తూ ఇప్పటికైనా ఇటువంటి దుర్మార్గం అయినటువంటి ఆలోచనలను మానుకొని ప్రజాహితమైనటువంటి కార్యక్రమాలకు మీరు కనీసం నాంది పలుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు తానికొండ దయా బాబు,ఫరీద్ మస్తాన్,మదపాటి ఆంద్రెయ,గుడిపల్లి సాంబశివరావు, యలమంద, పరిస రమేష్ గౌడ్, నాగరాజు, రాఘవేంద్ర, ప్రసాద్, శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు భూసేకరణ చేపట్టాలి



**బాపట్ల - నవభూమి :** జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్‌లో త్రాగునీటి సరఫరా,పరిశ్రమలకు భూసేకరణ,ఇసుక రవాణా,స్వచ్ఛ ఆంధ్ర,పరిశ్రమల స్థాపన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ ప్రాజెక్టుల నిర్మాణాలకోసం చీరాల,రేపల్లె డివిజన్ ల్లో భూసేకరణ చేపట్టాలన్నారు.రుతుపవనాలు రాకముందు ప్రజలకు ఇసుక కొరత లేకుండా ముందస్తుగా లక్ష టన్నుల ఇసుకను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టులు,నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.జిల్లాలో ప్రస్తుతం గాజులంక-1 ఇసుక రీచ్ నుండి ఇసుక సరఫరా జరుగుతుందన్నారు.గాజులంక-2 ఇసుక రీచ్ త్వరలో ప్రారంభించడము జరుగుతుందన్నారు.జువ్వలదిన్నే ఇసుక రీచ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏజెన్సీ ద్వారా త్వరలో ప్రారంభిస్తారన్నారు.జిల్లాలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కృష్ణ పశ్చిమ కాలువల ద్వారా త్రాగునీటి ట్యాంకులకు నీరు నింపు కోవాలని ఆయన అధికారులు ఆదేశించారు.బాపట్ల పట్టణానికి త్రాగునీరు అందించే రక్షిత మంచినీటి పథకానికి కృష్ణ పశ్చిమ కాలువ ద్వారా నీటిని నింపుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.జిల్లాలో జరిగిన ఎంఎస్ఎంఇ సర్వే రివాల్యుడేషన్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.జిల్లాలో పెన్షన్లు పంపిణీలో మూడుసార్లు ఫిర్యాదులు వచ్చిన సిబ్బందిని పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలని అధికారులకు చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,గనులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్,జిల్లా సరఫరాల శాఖ అధికారి విల్లీయమ్స్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్,రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వేమిరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు

## అనాథాశ్రమాలకు నిత్యావసర సరకుల పంపిణీ



**నెల్లూరు,ఏప్రిల్ 17,(నవభూమి)::**నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కోవూరు ఎమ్మల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ నెల 19న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు నేపథ్యంలో గురువారం సాయంత్రం టిడిపి నాయకులు డేవిడ్ జాన్, అతడి అనుచరులు నెల్లూరు పరిధిలోని గీతామయి వృద్ధుల ఆశ్రమం,వియాని,విశ్వభారతి అంధుల ఆశ్రమానికి 50 వేల విలువైన నిత్యావసర సరకులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతులమీదుగా వితరణ చేశారు.అనంతరం కేకు కట్ చేశారు.ఈ సందర్భంగా ప్రశాంతమ్మ మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా డేవిడ్ జాన్ ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని,ఇంతమంది యువత తమ వెంట ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సొంత డబ్బులు పెట్టుకుని అనాధాశ్రమాలకు నిత్యావసర సరకులు అందించారని కొనియాడారు.ఈ సందర్భంగా యువతకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజేష్ రెడ్డి,మౌళి, శామ్యూల్,హరి, పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలు బంగారు రుణాలను వడ్డీతో రెన్యూవల్ చేయాలి




**అనంత పురం ఏప్రిల్ 17 నవభూమి :** మండల ప్రధాన కార్యదర్శి వన్నా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ కి పంట రుణాలు, బంగారు రుణాలుకి సంబంధించి జాతీయ బ్యాంకులు అయిన కెనరా బ్యాంక్, ఏపీజీబీ బ్యాంక్ , సొసైటీ బ్యాంకులలో వడ్డీ మాత్రమే కట్టించుకుని రుణాలను రెన్యువల్ చేయవలసిందిగా తాసిల్దార్ కి, కెనరా బ్యాంక్ చెన్నై కొత్తపల్లి బ్రాంచ్, ఏపీజీబీ ఎన్ఎస్ గేట్ బ్రాంచ్ మేనేజర్ల కి ఒక మెమోరాండం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఎటువంటి తనకా లేకుండా ఐదు లక్షల వరకు కిసాన్ క్రెడిట్ కార్డులను ఐదు లక్షలు లిమిట్ తో కిసాన్ క్రెడిట్ కార్డులు కూడా మంజూరు చేయవలసిందిగా ఆ మెమరాండంలో కోరడమైనది. విషయంపై తాసిల్దార్ స్పందిస్తూ మీ యొక్క మెమరాండంనుకలెక్టర్ కి నివేదిక రూపంలో పంపిస్తామని తెలియజేశారు. అలాగే కెనరా బ్యాంక్ మేనేజర్ ఈ విషయంపై ఎస్ ఎల్ బిసి గైడెన్స్ మేరకు నడుచుకుంటున్నామని మీరు ఇచ్చిన మెమరాండమును ఎస్ ఎల్ బి సి వారికి నివేదిస్తామని తెలియజేశారు రైతుల అభ్యున్నతి కోసం మా బ్యాంకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని రైతుల గురించి ఆలోచించేది మా బ్యాంకు మాత్రమేనని ఇది రైతుల బ్యాంకు అని ఎల్లప్పుడూ రైతులు అండగా ఉంటుందని వారు తెలియజేశారు. ఇదేవిధంగా ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ కూడా ఇదే విషయం తెలియజేశారు మా బ్యాంక్ ఎప్పటికీ బంగారు రుణాలు పంట రుణాలును వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేస్తున్నాము అని మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వన్నా చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు శివమూర్తి, కిసాన్ మోర్చా అధ్యక్షులు వన్న నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు జిలకర ఆంజనేయులు, విస్తారక్ చిట్ర శివయ్య, కార్యకర్తలు వెంకట్రామిరెడ్డి, వినోద్ కుమార్, భాస్కర్ రెడ్డి, రామ్మూర్తి, రాప్తాడు సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి పలువురు మండల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమ్మినేని వెంకట్ జన్మదిన వేడుకలు







**మార్టూరు, ఏప్రిల్ 17 (నవభూమి):**పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహాయ నిర్వహకులు కొమ్మినేని వెంకట్ జన్మదిన వేడుకలు మార్టూరులో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని మార్టూరులోని వెంకయ్య అనాధాశ్రమంలో ఆయన సతీమణి కరుణ శ్రీ, కుమారుడు కార్తికేయ సాయి, అన్నదానం నిర్వహించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఆశ్రమం అధ్యక్షులు, శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. వెంకట్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆశ్రమంలోని పెద్దలు దీవించారు.

నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్ శుక్రవారం 18,ఏప్రిల్ 2025



# పరిశ్రమల స్థాపనకు అన్ని వనరులు,అనుమతులు సమకూర్చాలి

**బాపట్ల - నవభూమి :** పరిశ్రమల స్థాపనకు అన్ని వనరులు, అనుమతులు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహక జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది.పరిశ్రమలతో ఉత్పాదకత,ఉపాధి అవకాశాలు, ఆదాయ వనరులు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ చెప్పారు.పరిశ్రమలు స్థాపించడానికి ముందుకువచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు.అవసరమైన వనరులు సమకూర్చడం, అనుమతులకు సహకరించాలన్నారు.అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పలు సూచనలు చేశారు.పరిశ్రమల స్థాపనకు ఇటీవల సింగిల్ డెస్క్ విధానంలో 189 దరఖాస్తులురాగా,అందులో 171 దరఖాస్తులు అనుమతులు పొందాయన్నారు.పీఎం ఈజిపి పథకం కింద 56 యూనిట్లు స్థాపించాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.రూ.1.53 కోట్ల నిధులతో యూనిట్ల స్థాపన లక్ష్యం కాగా 65 యూనిట్లను ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు.లక్ష్యానికి మించి రుణాలు ఇచ్చామని,రూ.2.13 కోట్ల నిధులు వెచ్చించినట్లు తెలిపారు.పీఎం విశ్వకర్మ పథకానికి జిల్లా నుంచి 38 వేల 446 దరఖాస్తులు వచ్చాయన్నారు.వాటిని పరిశీలించిన తదుపరి అందులో 4,765 దరఖాస్తులను కేంద్రానికి పంపామన్నారు.2,916 దరఖాస్తులకు అనుమతులు లభించాయన్నారు.గతంలో పరిశ్రమల స్థాపించి మనుగడ సాగిస్తున్న 41 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద రూ.3.0 కోట్ల నిధులు రాయితీ కల్పించాలని ప్రతిపాదిస్తూ జిల్లా కలెక్టర్ ఆమోద ముద్ర వేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,కమిటీ కన్వీనర్ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై.రామకృష్ణ,అనుబంధ శాఖల జిల్లా అధికారులు,ఫ్యాప్సీ కార్యదర్శి భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## జాలవాడి గ్రామంలో నేటి నుంచి 20వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు



**పెద్దకడబూరు ఏప్రిల్ 17 (నవభూమి):**పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడిలో వెలసిన శ్రీ భీమరాయస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభంకానున్నాయి ఆలయ కమిటీ సభ్యులు గురువారం పత్రిక విలేకరులకు తెలిపారు.ఈ నెల 20వ తేదీ వరకు వరకు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ఆలయ పెద్దలు తెలిపారు.18న ఉదయం స్వామికి ప్రత్యేక అభిషేకాలు,సాయంత్రం ప్రభోత్సవం ఉంటుందన్నారు.19న రథోత్సవం నిర్వహిస్తామని చెప్పారు.మూడు రోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు మండల పరిధిలో ఉన్నటువంటి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీర్వాదములను పొందాలని వారు తెలిపారు.

## ప్రజల సమస్యలుపై పోరాడుతా: అమలాపురం నియోజవర్గంవైసిపి ఇన్చార్జ్ శ్రీకాంత్ గ్రామాల్లో తొలిఅడుగు



**ఉప్పలగుప్తం (నవభూమి)** అమలాపురం నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్గా తొలి సారి అమలాపురం నియోజకవర్గానికి విచ్చేసి ఉప్పలగుప్తం మండలం ఎన్. కొత్తపల్లి నల్లావారి పేట నందు రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్థానిక ప్రజలను కలిసి అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్న అమలాపురం వైసిపి ఇంచార్జి పినిపే శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బద్రి బాబ్జి, కుంచె చిన్ని, బొడ్డు బుజ్జి, మోటూరి సత్యం కాపు,నడింపల్లి వాసురాజు, మండల సర్పంచ్ సమైక్య అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, నల్ల నాయుడు, బడుగు గణేష్, యనమదల పల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్గా పుప్పాల అప్పలరాజు



**మాడుగుల ఏప్రిల్ 17 నవభూమి** మాడుగుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో 30 మందిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా అందులో మాడుగుల కు అప్పలరాజు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం రాత్రి ఆయనకు పలువురు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి , స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కి కృతజ్ఞతలు తెలిపారు.

## 102 సంవత్సరాలు వయో వృద్దురాలు మృతి



**అమలాపురం. ఏప్రిల్18. నవభూమి :**కవి రచయిత బోయి భీమన్న బంధువు 102 సంవత్సరా లు వయోవృద్దురాలు సీనియర్ జర్నలిస్టు బోయి రాంబాబు మాతృ మూర్తి బోయి సీతమ్మ గురువారం ఆమే స్వగ్రామం మామిడికుదురులో మృతిచెందారు. అమేకు ఈ రోజువరకు మాట గంభీరం పోలేదు. ఆమెకుఇద్దరు కుమారులు అయిదుగురు కుమారులు 23మంది మనవలు 37 మంది ముని ముని మనవులు ఏడుగురు ముని మనవల బిడ్డలు మొత్తం 67 మంది కుటుంబం తో సంతోషంగా గడిపిందని. ఆమె ఎంతో మంది పేదవారికి పెళ్లిళ్లు చేసి వారికి ఆర్థికంగా సహాయపడే వారిని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి మృతితో విచారంలో వున్న జర్నలిస్టు రాం బాబును పలువురు జర్నలిస్టు లు పరామర్శించి సానుభూతిని సంతాపాన్ని వ్యక్తంచేసారు.

## 3 ఏళ్ల ఆస్తి పన్ను బకాయిలు చెల్లింపు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘమనకు సంబంధించి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వారు గత మూడు సంవత్సరముల ఆస్తి పన్ను అక్షరాల ఒక కోటి 73వేల రూపాయలను చెక్కు రూపంలో ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి కి అందజేశారు. ఈ చెల్లింపు ద్వారా 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు గాను బాపట్ల పురపాలక సంఘం పన్నుల వసూళ్లలో 95% అధిగమించింది. ఈ విషయమై కమిషనర్ మాట్లాడుతూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అయినందుకు పురపాలక సంఘ ప్రజలకు మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పన్నుల వసూళ్లలో సహకరించిన సిబ్బంది అందరికీ కమిషనర్ గారు అభినందనలు తెలిపారు.



# పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను పాటించాలి

◆ ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలను తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 17 : నవభూమి :**జిల్లాలోని అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను పాటించాలని, ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ మరియు డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లను జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో భద్రత అనేది చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లాలో ఆఫ్ సైట్ కెమికల్ ఎమర్జెన్సీ ఏర్పడినపుడు దానిని సమర్థవంతంగా అదుపు చేయడానికి, ప్రజలకు మరియు పర్యావరణానికి ఎటువంటి నష్టం జరుగకుండా ఉండేందుకు కావలసిన ఆఫ్ సైట్ అత్యవసర ప్రణాళికని రూపొందించాలన్నారు. ఆఫ్ సైట్ అత్యవసర ప్రణాళిక ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి మోక్ డ్రిల్స్ ను నిర్వహించాలని అధికారులను మరియు పరిశ్రమల యజమాన్యాలను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సేఫ్టీ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. ఆయా పరిశ్రమలలో ప్రమాదకర రసాయనలపై కార్మికులకు అవగాహన కల్పించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతపై ప్రతి ఒక్క కార్మికునికి తెలియజేయాలన్నారు. పరిశ్రమలలో మోక్ డ్రిల్ జరిగిందా లేదా అనేది పరిశీలించాలని, పరిశ్రమలను అధికారులు ఎప్పుడు తనిఖీ చేశారు, ఇండస్ట్రీ సేఫ్టీ ఆడిట్ ఎప్పుడు చేశారు, అనేదానిపై ట్రాక్ ఎక్సెల్ షీట్ అందజేయాలన్నారు. ఫ్యాక్టరీస్ యాక్ట్ కింద రాని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. పరిశ్రమలలో రసాయనాలు లీక్ అయితే సంబంధిత పోలీస్ స్టేషన్ కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కి, ఎస్డిఆర్ఎఫ్ సెల్, తదితరులకు సమాచారం వచ్చేలా ఎస్ఎంఎస్ అలెర్ట్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ, కెమికల్ ఫ్యాక్టరీస్ కార్యనిర్వాహకులు, భద్రతా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

◆ రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్



**బాపట్ల - నవభూమి :** రాష్ట్రంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి త్రాగునీరు,ఇసుక సరఫరా, స్వచ్ఛఆంధ్ర, సోలార్ విద్యుత్తు,పరిశ్రమల స్థాపన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎస్.పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడు తూ రాష్ట్రంలో ప్రజలకు ఎక్కడ కూడా త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో త్రాగునీటి ట్యాంకులకు ఈనెల 20 తేదీలోగా నీటిని నింపుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు.రాష్ట్రంలో పశువులకు అవసరమైన తాగునీటి తొట్టెలను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు.రాష్ట్రంలో ప్రజలకు ఇసుక కొరత లేకుండా సిద్ధం చేసుకో వాలని ఆయన అధికారులకు సూచించారు.మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమరవాణా కాకుండా ప్రత్యేక చెక్ పోస్టులు,పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఇసుక రవాణా గురించి జిల్లా కలెక్టర్లు జిల్లా ఎస్పీలు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకోవాలని ఆయన చెప్పారు.రాష్ట్రంలో సోలార్ ప్రాజెక్టులు నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులు చెప్పారు.ఈ సమావేశంలో బాపట్ల జిల్లా నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల మున్సిపాలిటీలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కృష్ణ పశ్చిమ కాలువల నుండి నీటిని విడుదల చేయాలని ఆయనకు అధికారులు కోరారు. జిల్లాలో కృష్ణ పశ్చిమ కాలువ క్రింద ఉన్నటువంటి త్రాగునీటి చెరువులను నీటిని కూడా నింపు కోవడానికి నీటిని విడుదల చేయాలని ఆయన చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లాకలెక్టర్తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్,రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి పాల్గొన్నారు.



## నూతన రథం పనులు పరిశీలించిన కోన

**బాపట్ల - నవభూమి :** బాపట్ల శ్రీ బావన్నారాయణ స్వామి దేవాలయానికి చెందిన నూతన రథం పనులను పరిశీలించిన బాపట్ల మాజీ శాసన సభ ఉప సభాపతి మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి పరిశీలించారు. ఈ సందర్భంగా రథం పనులపై శిల్పి గణపతి ఆచారి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాసమూర్తితో ఆయన చర్చించడం జరిగింది. అనంతరం భావదేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆయన వెంట బాపట్ల పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు మండల అధ్యక్షుడు ఏడుకొండల రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ విభాగ,సచివాలయ సిబ్బందిని అభినందించిన మునిసిపల్ కమిషనర్


**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ కౌన్సిల్ హాల్లో జరిగిన ఓ కార్యక్రమంలో 2024 -2025 ఆర్థిక సంవత్సరమునకుగాను బాపట్ల పురపాలకు సంఘం 95 శాతం పన్నుల వసూళ్ళు అధిగమించిన సందర్భంగా రెవెన్యూ విభాగ సిబ్బందిని,సచివాలయ సిబ్బందిని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి అభినందించారు.



# ఆ భవనాల్లో భద్రత ఉందా?

**విజయనగరం-నవభూమి :**ఉమ్మడి జిల్లాలో వందకుపైగా కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఉన్నాయి. చాలావాటికి అనుమతుల విషయంలో అనేక అనుమానాలున్నాయి. భవన నిర్మాణాల నుంచి విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాల వరకు అన్నింటా నిర్లక్ష్యం కనిపిస్తోంది. కనీస నిబంధనలు పాటించకపోయినా అధికారులు సమగ్రంగా పరిశీలించకుండా అనుమతులు ఇచ్చేశారు. ఇటీవల విద్యాసంస్థల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అగ్నిప్రమాదాలు జరిగితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. అయినా సరే యంత్రాంగం తీరులో మార్పులు రావడం లేదు. వాస్తవానికి ప్రవేశాల సంఖ్య ఆధారంగా జూనియర్ కాలేజీలకు అనుమతి ఉంటుంది. అదే సమయంలో ప్రవేశాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలి. ఇదెక్కడా పాటిస్తున్న దాఖలాలు లేవు.ఒక గదికి 40 మందికి మించి విద్యార్థులు ఉండకూడదు.

# వైసీపీ కుట్రలను ప్రజలు నమ్మరు



**ఎమ్మిగనూరు-నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ, మాజీ సీఎం జగన ప్రాం తాల, మతాల, కులాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు చేస్తున్నారని, ప్రజలు వీటిని నమ్మరని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆరోపించారు. బుదవారం పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు దాదాపు 2వేల మందికి పైగా వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బీవీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చు కున్నారు. వైసీపీకి చెందిన మున్సిపల్ కో-ఆప్షన మెంబర్ హసీనా, ఆమె భర్త గట్టు ఖాజా, వైసీపీ నాయకులు, ప్రముఖ సామజిక వేత్త మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు ఆయన అనుచరులు, వైసీపీకి చెందిన నంబూరి సురేష్తో పాటు మరి కొందరు, తెలుగురాముడు ఆయన అనుచరులు, టౌన బ్యాంకు మాజీ డైరెక్టర్ శ్రీరాములు, పాత పదకొండో వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ లచ్చన్న, వైసీపీ నాయకులు వెంకటేష్, రవి, ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు కదిరికోట అనిల్ కుమార్, కదిరికోట శాంతరాజు, ఎంఎస్ నగర్కు చెందిన ఎంఆర్ మోహన, మాల రాజేష్లతో పాటు వారి అనుచరులు పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే బీవీ సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు శ్రీరాములు, టీడీపీ నాయకులు రామదాసు గౌడ్, నరసింహులు, కాశీం వలి, ధర్మాపురం గోపాల్, కురువ మల్లయ్య, ముల్లా కలీముల్లా, రామకృష్ణ నాయుడు, రంగస్వామి గౌడ్, అల్తాఫ్, రాజు, మహేష్, షాలేమ్, జయన్న, నరసన్న గౌడ్, కొండన్న గౌడ్, గుల్లా సలాం, కటారి రాజేంద్ర పాల్గొన్నారు.

## బాలికల సంక్షేమ పథకంపై ఆరా తీసిన పీవీజి కుమార్



**మాడుగుల ఏప్రిల్ 17 నవభూమి :**బాలికల సంరక్షణ పథకం కింద అర్హత పొందిన బాలికలకు చెల్లించాల్సిన పేమెంట్ల పరిస్థితి ఏమైందో తెలపాలని రాష్ట్ర కొప్పు వెలమ సంక్షేమ శాఖ చైర్మన్ పీ వీ జి కుమార్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. బుధవారం విశాఖ జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 లో అప్పటి వరకు ఒక ఆడపిల్ల ఉన్న ఇంట్లో ప్రభుత్వ వైద్య సంరక్షణ వర్తింపజేస్తూ 20 ఏళ్ల తరువాత లక్ష రూపాయలు గా నిర్ణయించారు.ఆ పథకంపై పూర్తి వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు.

## రన్ ఫర్ రన్నర్ జీసెస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**బాపట్ల -నవభూమి :** ఈ నెల 19వ తేది శనివారం రన్ ఫర్ రన్నర్ జీసెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎఫ్బ్యు కోల్ తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సంఘ ప్రతినిధులతో కలిసి బుధవారం విజయలక్ష్మీపురంలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ,మండల పరిధిలోని సంఘకాపరులు పెద్దలు,విశ్వాసులు,యువత ఈ కార్యక్రమానికి తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 6 గంటలకు సూర్యలంక రోడ్డులోని ఇండెన్ గ్యాస్ గూడెం వద్ద నుంచి ప్రారంభమై విజయలక్ష్మీపురం, కొత్తపేట, దగ్గుమల్లివారిపాలెం, విలియం బూత్,జూనియర్ కళాశాల, అంబేద్కర్ సర్కిల్, పాతబస్టాండ్,కొతబస్టాండ్, విద్యానగర్ వరకు కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి సీబీజెడ్ చర్చ్ వద్ద ఈ కార్యక్రమాన్ని ముగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గేరా మణిభూషణ్, దాసరి శ్యామ్ లివింగ్టన్,గడ్డం ఏలియా,జి.జాన్వెస్లీ,కాగిత సుందరదాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు సంభవిస్తే గాని అధికారులు చర్యలు తీసుకోరా: అధికారులు నిర్లక్ష్యంతో భయం భయంతో గ్రామస్తులు



**మద్రిపాడు, ఏప్రిల్ 16(నవ భూమి) :**మండల కేంద్రమైన మద్రిపాడుకు కూతవేటు దూరంలో కొత్త అల్లం పాడు గ్రామంలో షేక్ ఖాజా హుస్సేన్ ఇంటిపై కరెంటు లైన్ పోవడంతో ఏ క్షణంలో ఏం జరుగుద్దని భయంతో గురవుతున్నారు ఎలక్ట్రికల్ ఏఈ కార్యాలయానికి గ్రామస్తులు పలుమార్లు చెప్పులు అరిగాలా తిరిగిన పని మాత్రం శూన్యం అంటున్నారు గ్రామస్తులు మిద్దె పైన లైన్ పోయే విషయం మాకు మాత్రమే తెలుసు కానీ బంధువులు వచ్చినప్పుడు బట్లు అరేసే తీగాని కరెంటు వైర్లపై బట్టలు వేస్తే పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మిద్దెపై పోతున్న వైర్లను తొలగించి పక్కన లైన్ లాగాలని గ్రామస్తులు ధ్వజమెత్తుతున్నారు.

## నాటుసారా తయారీకి పాల్పడితే చర్యలు



**బాపట్ల - నవభూమి :** నాటుసారా తయారీ,అమ్మకం మరియు రవాణా వంటి చర్యలకు పాల్పడినట్లయితే చర్యలు తప్పవని అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్ బాపట్ల బి.వెంకటేశ్వర్లు అన్నారు.నవోదయం 2.0కార్యక్రమంలో భాగంగా గురువారం అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్,బాపట్ల బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బేతపూడి,స్టువర్టుపురం గ్రామాలలో నాటు సారాయి గురించి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.వివిధ నాటు సారాయి కేసులలో ముద్దాయిలుగా ఉన్నటువంటి వారి ఇళ్లకు వెళ్ళి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.నాటు సారాయి తయారీ,అమ్మకం రవాణా వంటి చర్యలకు పాల్పడినతే చట్ట కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక,బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ,వెదుల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి.భాగ్యరాజు,బాపట్ల ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్,ఎస్.మౌనిక,స్టూవర్టుపురం విఆర్ఓ విజయలక్ష్మి, బేతపూడి విఆర్ఓ వలి,సిబ్బంది పాల్గొన్నారు.

## మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్పై అవగాహన కార్యక్రమం



**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రియల్ టైం గవర్నెన్స్ ద్వారా సేవలు అందించే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ అప్లికేషన్ వినియోగంపై పురపాలక సంఘ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి అవగాహన కల్పించారు. వాట్సాప్ నెంబర్ అయిన 9552300009 ద్వారా ప్రభుత్వం అందించు సేవలను సులభతరంగా పొందవచ్చున్నారు.మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలను ప్రజలు అవగాహన కలిగించుకొని ప్రభుత్వం అందించు ధ్రువీకరణ పత్రాలను,ప్రభుత్వ బిల్లులను సులభంగా చెల్లించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్ కృష్ణారెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి ఎస్.మల్లికార్జునరావు,మేనేజర్ పి.లక్ష్మయ్య,మెప్మా సీఎంఎం నర్రా సుబ్రహ్మణ్యం, పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.